GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# T MEDIA టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- జూన్ 13-2024 పేజీలు : 4

# ఎపికి ఉజ్వలమైన భవిష్యత్తు

**అందించడానికి**

**కట్టుబడి ఉన్నాం**

**-ప్రధానమంత్రి నరేంద్ర మోడి**



**టీ మీడియా,జూన్ 12,కృష్ణా :**

ఎపికి ఉజ్వలమైన భవిష్యత్తును అందించడానికి సంపూర్ణంగా కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడి అన్నారు. బుధవారం గన్నవరం వద్ద జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ సహా 24 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడి ముఖ్య అతిథిగా హాజరై ఎపి నూతన ప్రభుత్వానికి ఆశీస్సులు అందజేశారు. అనంతరం మోడి సోషల్ మీడియాలో స్పందించారు. " ఎపిలో కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార వేడుకకు హాజరయ్యాను. ఎపి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబుకు, మంత్రులుగా ప్రమాణం చేసిన ఇతరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎపికి ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు, మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు, టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉంది. యువత ఆశలను ఈ ప్రభుత్వం నెరవేర్చుతుంది " అని స్పష్టం చేశారు.

# చంద్రబాబు నాయుడు అను నేను



## -4వసారి సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం

- ప్రధాని మోదీ,కేంద్ర మంత్రులు హాజరు
- తరలివచ్చిన అతిరథ మహారథులు



**టి మీడియా, జూన్ 12, విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. కేసరపల్లిలోని ఐటీ పార్క్‌లో ఈ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని అంగరంగవైభవంగా జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, రాష్ట్రవిభజన తరువాత రెండు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అరుదైన ఘనతను సాధించారు. మొన్నటి వరకు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చరిత్రను తిరగరాస్తూ తాజాగా నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఏపీ ముఖ్యమంత్రిగా జూన్ 12 ఉదయం 11.27 నిమిషాలకు సింహలగ్నంలో బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి దేశ ప్రధాని మోదీతో పాటు ముఖ్యశాఖల కేంద్ర మంత్రులు హాజరు అయ్యారుఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు సార్లు, రాష్ట్రవిభజన తరువాత రెండు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అరుదైన ఘనతను సాధించారు. మొన్నటి వరకు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చరిత్రను తిరగరాస్తూ తాజాగా నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఏపీ ముఖ్యమంత్రిగా జూన్ 1 2 ఉదయం 11.27 నిమిషాలకు సింహలగ్నంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి దేశ ప్రధాని మోదీతో పాటు ముఖ్యశాఖల కేంద్ర మంత్రులు హాజరయ్యారు. 2014లో తెలంగాణ నుంచి ఆంధ్ర రాష్ట్రం వేర్పడిన తరువాత ఏపీ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2019 నుంచి 2024 వరకు ప్రతిపక్ష నేతగా ప్రజల్లో తిరుగుతూ వారి కష్టసుఖాల్లో పాల్పంచుకున్నారు. 2024లో తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సంచలన విజయాన్ని సాధించి నాలుగోసారి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టారు. ఇప్పటి వరకు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన ఏకైక తెలుగు నాయకుడిగా చరిత్ర ఉన్న నేపథ్యంలో మరోసారి సీఎం పదవిని చేపట్టి తన రికార్డును తానే తిరగరాసుకున్నారు.

**తరలివచ్చిన అతిరథ మహారథులు**

చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి అతిరథ మహారథులు తరలివచ్చారు. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, తమిళనాడు మాజీ సీఎం పన్నీర్ సెల్వం, కేంద్ర మంత్రులు చిరాక్ పాశ్వాన్, అనుప్రియ పటేల్, అథవాలేతో పాటు ఎన్డీఏ పక్ష నేత ప్రఫుల్ పటేల్ హాజరయ్యారు. బీజేపీకి చెందిన అగ్రనేతలంతా కేసరపల్లిలో ల్యాండ్ అయ్యారు. ప్రధాని మోదీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, గడ్కరీ, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇక తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్ సహా ప్రముఖులంతా చంద్రబాబు ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు.

**చంద్రబాబు రాజకీయ ప్రస్థానం ఇలా**

1995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆ తరువాత 1999లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి ఎన్నికయ్యారు. విభజన రాష్ట్రంలో 2014 నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు. 2024లో మరోసారి సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టి తెలుగుజాతికే చెరిగిపోని ముద్రను వేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలం పూర్తైతే మొత్తం 19ఏళ్ల పాటు తన విలువైన సేవలను రాష్ట్రానికి అందించిన వారి ఖాతాలో చెరిగిపోని ముద్ర వేసుకోనున్నారు. చంద్రబాబు పీఠమెక్కిన తరువాత తీసుకున్న ప్రతి నిర్ణయం సంచలంగా ఉండేది. టెక్నాలజీ మొదలు వ్యవసాయం వరకు, విద్య మొదలు మద్యం వరకు ప్రతి నిర్ణయంలో తనదైన మార్క్ చూపించారు. గతంలో హరితాంధ్రప్రదేశ్ సాధకుడిగా, స్వచ్ఛాంధ్రప్రదేశ్ సేవకుడిగా కూడా పేరొందారు. తాజాగా నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ శ్రామికుడిగా తన అడుగుల వేగం పెంచుతూ అభివృద్ధిదిశగా ముందుకు సాగుతున్నారు.

# కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను

**-మంత్రిగా పవన్ కల్యాణ్ ప్రమాణం**



**టి మీడియా, జూన్ 12, విజయవాడ:**

జనసేన అధ్యక్షులు, పిఠాపురం ఎమ్మెల్యేగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలోని కేసరపల్లి వేదికపై గవర్నర్ అబ్దుల్ నజీర్ సమక్షంలో తొలిసారి మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు పవన్ కళ్యాణ్. సినిమా నటుడిగా గుర్తింపు పొందిన పవన్ తొలిసారి చట్టసభలకు వెళ్తున్నారు. అందులోనూ తొలి ప్రాధాన్యంలోనే మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో తమ అభిమానుల్లో ఆనందం ఉప్పొంగుతోంది. వేదికపై పవన్ కళ్యాణ్ అనే నేను అని ప్రమాణ స్వీకారం చేసే సమయంలో అభిమానుల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర్యారు. ఆయనతోపాటు కేంద్ర మంత్రులు జేపీనడ్డా, అమిత్ షాతోపాటు పలువురు ముఖ్య నేతలు, సినీ ప్రముఖులు ప్రారంభమయ్యారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు కూడా ఈ వేదికను అలంకరించారు.

# మంత్రిగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం



**టి మీడియా, జూన్ 12, అమరావతి:**

మంత్రిగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేశారు. నారా లోకేష్‌తో గవర్నర్ అబ్దుల్ నజీర్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఎమ్మెల్యేగా గెలవలేరంటూ వైసీపీ చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. చివరకు బాడీ షేమింగ్‌కు సైతం వెనుకాడలేదు. ఇష్టానుసారంగా లోకేష్‌పై విమర్శలు గుప్పించారు. వాటన్నింటికీ ఈ ఎన్నికల్లో నారా లోకేష్ సమాధానం తన విజయంతో చెప్పారు. వైసీపీ నేతలెవ్వరికీ మాటల్లేకుండా చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఎమ్మెల్సీగా ఆపై.. మంత్రి పదవి చేపట్టారంటూ వైసీపీ చేసిన ఎద్దేవాకు గట్టి సమాధానం నారా లోకేష్ చెప్పారు. ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

# ఒడిశాలో కొలువుదీరిన కొత్త సర్కార్..

## మోదీ సమక్షంలో మోహన్ చరణ్ మాఝి ప్రమాణస్వీకారం

**టీ మీడియా, జూన్ 12,ఒడిశా**

:లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. రెండున్నర దశాబ్దాలుగా ఒడిశాను ఏలిన బీజేడీ పాలనను అంతం చేసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది బీజేపీ. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా బీజేపీ అగ్రనేతలు తరలిరాగా కొత్త ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝి ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ రఘుబర్ దాస్? బుధవారం ఆయన చేత ప్రమాణం చేయించారు. మోహన్? తోపాటు కనక్ వర్ధన్ సింగ్ దేవ్, ప్రవతి పరీదా ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. మరికొందరు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని భువనేశ్వర్?లోని జనతా మైదానంలో జరిగిన ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్? సహా పలు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు హాజరయ్యారు.గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హేమానంద బిస్వాల్, గిరిధర్ గమాంగ్ మాత్రమే ఒడిశాకు గిరిజన ముఖ్యమంత్రులుగా పనిచేయగా, ఇప్పుడు మాఝి మూడో గిరిజన ముఖ్యమంత్రిగా నిలిచారు. అంతకుముందు మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభ పక్ష సమావేశంలో మోహన్? చరణ్?ను తమ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎమ్మెల్యేలు.

**ఎవరీ మోహన్ చరణ్? మాఝి?**

ముఖ్యమంత్రిగా ఎన్నికైన మోహన్ చరణ్? మాఝి ప్రముఖ గిరిజన నేత. ఆయన తండ్రి ఒక సెక్యూరిటీ గార్డుగానూ పనిచేసేవారు. ఆధ్యాత్మిక భావాలు గల మోహన్ చరణ్ మాఝి విద్యార్థి దశ నుంచి ఆర్?ఎస్?ఎస్‌కు దగ్గరయ్యారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత సరస్వతీ విద్యామందిర్‌లో ఉపాధ్యాయునిగా పని చేశారు. తర్వాత న్యాయవాదిగా కొన్నిరోజులు పనిచేశారు. ఆ తర్వాత 1997 నుంచి 2000 వరకు మాఝి సర్పంచిగా పనిచేశారు. బీజేపీ గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా ఉండేవారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన మాఝి, కేంఝర్ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకు శాసనసభలో బీజేపీ సభాపక్ష



కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.ఇటీవల జరిగిన ఒడిశా శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయదుందుభి

3లో



### ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన

# నిర్మలా సీతారమన్

**టీ మీడియా,జూన్ 12,న్యూఢిల్లీ :**

నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థికమంత్రిగా మోడీ కెబినెట్‌లో మరోసారి చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీంతో వరుసగా రెండోసారి ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిమహిళగా నిర్మలా రికార్డుకెక్కారు. బుధవారం ఉదయం నార్త్ బ్లాక్‌కు చేరుకున్న ఆమెకు ఆర్థికశాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఈరోజు ఆమె ఆర్థికమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రెండోసారి ఆర్థికమంత్రిగా నిర్మలా వచ్చేనెలలో 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కాగా, నిర్మలా 2014 మోడీ తొలిసారి ప్రధాని అయినప్పుడు ఆయన కేబినెట్‌లో పరిశ్రమలు, వాణిజ్యశాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2017లో రక్షణశాఖ బాధ్యతలు చేపట్టారు. ఇక 2019లో మోడీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా నిర్మలాకు చోటు దక్కింది. ఇప్పుడు మూడోసారి మోడీ మంత్రివర్గంలో నిర్మలా ఆర్థికమంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించారు.

### కువైట్‌లో అగ్ని ప్రమాదం..

# 49 మంది మృతి

**టి మీడియా, జూన్ 12,దుబాయ్ :**

కువైట్‌లోని భవన నిర్మాణ కార్మికుల భవనంలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 41 మంది మరణించగా, 50 మందికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో అత్యధిక శాతం మంది భారతీయులు ఉన్నట్లు గల్ఫ్ నేషన్ ఓ ప్రకటనలో తెలిపింది.దక్షిణ అహ్మదీ గవర్నరేట్‌లోని మాంగ్ఫర్ ప్రాంతంలోని ఆరంతస్థుల భవనంలో బుధవారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. వంటగదిలో ప్రారంభమైన మంటలు భవనాన్ని చుట్టుముట్టాయి. ఒకే కంపెనీలో పనిచేస్తున్న దాదాపు 160 మంది భవన నిర్మాణ కార్మికులు ఆ భవనంలో నివసిస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది. మరణించిన వారిలో అత్యధిక శాతం మంది భారతీయులు ఉన్నట్లు సమాచారం. మాంగ్ఫర్ భవనంలో అగ్ని ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్లు కువైట్ అంతర్గత మంత్రి షేక్ ఫహాద్ అల్ -యూసఫ్ సబాహ్ పేర్కొన్నారు.భారతీయ కార్మికులు అధికంగా నివసించే భవనంలో బుధవారం మంటలు చెలరేగాయని కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో తెలిపింది. సమాచారం కోసం అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్ ం 965-65505246ని విడుదల చేసింది. అవసరమైన సాయం అందించేందుకు రాయబార కార్యాలయం కట్టుబడి ఉందని పేర్కొంది.ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్. జయశంకర ఎక్స్‌లో పేర్కొన్నారు.





# పది రోజుల్లో మళ్లీ వస్తా..

- పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు
- మున్నేరు ఆర్సీ వాల్స్ సందర్శనలో మంత్రి పొంగులేటి

**టీ మీడియా,జూన్ 12,ఖమ్మంరూరల్ :**

ఇప్పటికే నాలుగు నెలల ఆలస్యం అయింది.... ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి.... ఇందుకోసం ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడండి.... పది రోజుల్లో మళ్లీ వస్తా.... పనుల్లో పురోభివృద్ధి లేకపోతే చర్యలు తప్పవు.... నాణ్యత లోపించినా ఊరుకునేది లేదంటూ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులతో పేర్కొన్నారు. దానవాయిగూడెంలో మున్నేరు ఆర్సీ వాల్స్ నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవో గణేష్ తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ.... యుద్ధప్రాతిపదికన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అధికారులు మున్నేరుకు ఇరువైపులా ఉన్న ప్రభత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని సూచించారు. గోళ్లపాడు సైడ్ డ్రైన్ల మాదిరిగా మున్నేరు సైడ్ డ్రైన్ లను నిర్మించాలని ఆదేశించారు. స్టార్టింగ్ పాయింట్ ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలని, తద్వారా మురికి నీరు మున్నేరులో చేరకుండా ఉంటుందని తెలిపారు.

### తెలంగాణ చరిత్రలో

# ప్రారంభం రోజు,పుస్త కాలు, దుస్తులు

- డిప్యూటీ సీఎం బట్టీ విక్రమార్క

**టీ మీడియా, జూన్ 12,ఖమ్మం బ్యూరో**

: తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఎన్. ఎస్. కెనాల్ కాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల పునఃప్రారంభ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. విద్యాభివృద్ధికి బడ్జెట్లో ఎన్ని నిధులైన కేటాయిస్తామని ఆయన తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాలల బంగారు భవిష్యత్తు పై రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే నిర్లక్ష్యధోరణి ఉండేదని, ఆ ధోరణి నుండి ఇష్టమని భావన ప్రజల్లో కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి కావాల్సిన తరగతి గది, త్రాగునీరు, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ సరైన సమయంలో అందిస్తే, మంచి ఫలితం ఉంటుందని, పాఠశాల తెరిచిన రోజునే అందేలా కార్యాచరణ చేశామన్నారు. ఇంగ్లీష్ మీడియంను బాగా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నట్లు తెలిపారు. విద్యా వ్యాప్తి లో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగిస్తామన్నారు. ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఆయన అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లు సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.





కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. విద్యపై ఎంత ఖర్చైన ప్రభుత్వం వెనకాడదని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పన చేస్తుందని అన్నారు. 2 వేల కోట్ల నిధులతో మిగిలిన సగం పాఠశాలలకు వసతుల కల్పన చేసి, కార్పోరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతామని అన్నారు. పేద పిల్లలే అగ్రస్థానంలో వుండేలా, విద్యాశాఖ కు సంబంధించి, ఎక్కడా లోటు లేకుండా చేస్తామన్నారు. మెగా డిఎస్సి ద్వారా సుమారు 10 వేల పోస్టుల భర్తీచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు విధుల నిర్వర్తించాలని అన్నారు. అనేక కష్టాలున్న ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాల ల్లో ఆధునిక విద్య, ఆధునిక వైద్యం అందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, పాఠశాలలు పునఃప్రారంభం నాడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడం చాలా హర్షించదగ్గ పరిణామమని అన్నారు. విద్యార్థుల యూనిఫామ్ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారుచేయించామన్నారు. కటింగ్, కాజా, బటన్ మిషన్ల పట్ల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు ఆయన తెలిపారు. యూనిఫామ్ మంచి నాణ్యత తో ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధన చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న వజ్రాల వేట

- అధిక సంఖ్యలో తరలివస్తున్న ప్రజలు

**టీ మీడియా, జూన్ 12, మహానంది:**
మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతంలో వజ్రాల అన్వేషణకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు.ప్రతినిత్యం, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కాకినాడ, చిత్తూరు, కడప, నంద్యాల పలు జిల్లాలకు చెందిన ప్రజలు వచ్చి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ ప్రాంతంలో వజ్రాలు దొరుకుతాయని ప్రజలు పలు జిల్లాల నుండి వచ్చి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.నంద్యాల జిల్లాలో గత రోజులుగా వర్షాలు కురవడంతో నలుమూలల నుంచి పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తరలివచ్చి వజ్రాలను అన్వేషిస్తున్నారు. ఇక్కడ వజ్రాలు దొరుకుతాయని ప్రజలు తమ అదృష్టానికి పరీక్ష పెడుతున్నారు.ఇక్కడ ఎన్నో సంవత్సరాలుగా తొలకరి జల్లులు కురిసినప్పుడు ఈ ప్రాంతంలో వజ్రాలు దొరుకుతాయని ప్రతినిత్యం ప్రజలు నలుమూల ప్రాంతాల నుండి వచ్చు అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.వర్షం పడగానే ఏదో ఒక వజ్రం దొరుకుతుందని దాంతో లక్షధికారులు కావొచ్చనే ఉద్దేశంతో వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి తరలివచ్చి వజ్రాల అన్వేషణలో నిమగ్నమయ్యారు.



## మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లెల చిన్నారెడ్డి, రమాదేవి, ఆదిత్యా రెడ్డి

**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన మహేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న చిన్నారెడ్డి , చిన్నారెడ్డి సతీమణి జిల్లెల రమాదేవి , జిల్లెల ఆదిత్య రెడ్డి మహేష్ మృతి చెందిన విషయం తెలుసుకోని కన్నీటి పర్యంతమై వారి మృతదేహానికి నివాళులు అర్పించడం జరిగింది .చిన్నారెడ్డి కుటుంబ సభ్యులు మహేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి ఏ సమస్య వచ్చినా మేము ఉన్నామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి సహకరించండి

**-కమిషన ర్ కి కార్పొరేటర్ వినతి**



**టీ మీడియా,జూన్12,**
గోదావరిఖని ప్రతినిధి: ప్రజా ప్రయోజనాల దృశ్య 33వ డివిజన్లో అభివృద్ధికి సహకరించాలని, రామగుండం మున్సిపల్ కమిషనర్, మేయర్ అనిల్ కుమార్ కు, అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన బుధవారం కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 33వ డివిజన్లో ప్రజా ప్రయోజనాల దృశ్య పెండింగ్ లో ఉన్నటువంటి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరామని తెలిపారు. డివిజన్లో అభివృద్ధి పనుల గురించి అనేకసార్లు వినతిపత్రం అందజేశామన్నారు. డివిజన్లో అభివృద్ధిలో భాగంగా పెండింగ్లో ఉన్నటువంటి కల్వర్ బ్రిడ్జిలు, సి సి రోడ్డు సకాలంలో పూర్తి చేసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని ప్రజల పక్షాన కోరామన్నారు, కమిషనర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. పై సమస్యలపై వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సంకల్పం మేరకు అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి కమిషనర్, మేయర్, మున్సిపల్ అధికారులకు డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## భారత ఆర్మీ నూతన అధిపతిగా ఉపేంద్ర ద్వివేదీ..

**టీ మీడియా,జూన్12,హైదరాబాద్ :**



భారత ఆర్మీ కొత్త అధిపతిగా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ నియమితులయ్యారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ సి. పాండే ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో, ఆయన స్థానంలో ఉపేంద్ర ద్వివేదీని నియమించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. లెఫ్టినెంట్ జనరల్ ద్వివేదీ ప్రస్తుతం ఆర్మీ స్టాఫ్ వైస్ చీఫ్గా ఉన్నారు. ద్వివేదీ 1964లో జన్మించారు. 1984లో జమ్మూకశ్మీర్ రైఫిల్స్లో చేరారు. ఆర్మీలో 40 ఏళ్ల సర్వీస్ ఉన్న ఆయన ఆర్మీలో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. కశ్మీర్ లోయ, రాజస్థాన్ సెక్టార్లో పనిచేశారు. సెక్టార్ కమాండర్, అస్సాం రైఫిల్స్ ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో ఆయన డైరెక్టర్ జనరల్ ఇన్ఫాంట్రీ, నార్తర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్గా కూడా వ్యవహరించారు. రేవా సైనిక్ స్కూల్ పాఠశాలలో విద్యనభ్యసించిన ఆయన.. నేషనల్ డిఫెన్స్ కాలేజీ, యూఎస్ ఆర్మీ వార్ కళాశాలలో చదువుకున్నారు. డిఫెన్స్, మేనేజ్మెంట్ స్టడీస్ లో ఎంఫిల్ చేశారు. స్ట్రాటజిక్ స్టడీస్, మిలిటరీ స్టడీస్లో రెండు మాస్టర్ డిగ్రీ పట్టాలను పొందారు. దేశానికి ఆయన సేవలకు గాను పరమ విశిష్ట సేవా, అతి విశిష్ట సేవా పతకాలను కూడా పొందారు. ఇక ప్రస్తుత ఆర్మీ అధిపతి మనోజ్ పాండే 2022 ఏప్రిల్ 30న ఆర్మీ అధిపతిగా విధుల్లో చేరారు. మే నెలాఖరునే ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆయన పదవీ కాలాన్ని కేంద్రం మరో నెల రోజుల పాటు పొడిగించింది.

## రామగుండం కార్పొరేషన్, మండల పిటిడబ్ల్యూఏ అధ్యక్షునిగా కన్నూరి లక్ష్మణరావు

**జనరల్ సెక్రటరీగా నారాయణరావు**



**టీ మీడియా,జూన్ 12,గోదావరిఖని :**
బాపూజీ నగర్ లో ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొంకటి లక్ష్మీనారాయణ,ప్రధాన సలహాదారులు కన్నూరి సతీష్ కుమార్,జిల్లా అధ్యక్షుడు కేఎస్.నందు సమక్షంలో బుధవారం పిటిడబ్ల్యూఏ రామగుండం మండల అనుబంధ కమిటీ నియామక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కమిటీ సమావేశానికి హాజరైన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కోకటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... పిటీ డబ్ల్యూఏ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతూ వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు వెన్నంటే ఉంటూ టీచర్ల సమస్యలను పరిష్కరించడమే కాకుండా కమిటీ దృష్టికి వచ్చిన టీచర్స్ ఇబ్బందులను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న పరిస్థితుల్లో కమిటీని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర స్థాయిలో కూడా ఉపాధ్యాయులందరు ఎదుర్కొంటున్న కిష్టతరమైన సమస్యల పైన కూడా కచ్చితంగా పరిష్కారం జరిగే విధంగా నా వంతు పాత్ర కమిటీకి ఎప్పుడు ఉంటుందని తెలియజేశారు.అదేవిధంగా కమిటీ ప్రధాన సలహాదారులు కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ..సమాజంలో ఎంతో ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఇలాంటి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని సమగ్ర సమావేశన చేసి త్వరలోనే పరిష్కారం కనుగొనే దిశగా నా వంతు పాత్ర అసోసియేషన్ కు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కేఎస్ నందు మాట్లాడుతూ.. రామగుండం మండల టిటిడబ్ల్యు అనుబంధ కమిటీని ప్రతిపాదించడం జరిగింది.దానిని కొంకటి లక్ష్మీనారాయణ రామగుండం మండల ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనుబంధ కమిటీని ప్రకటిస్తూ అధ్యక్షులుగా కన్నూరి లక్ష్మణరావు,జనరల్ సెక్రటరీగా నారాయణరావు, ఉపాధ్యక్షులుగా ముత్యంరావు,సుచరిత, కోశాధికారి సంతోషి, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్,వెంకటేష్, కార్యవర్గ సభ్యులు రమా, రమేష్,సత్యం,సమీనా యాస్మిన్,నగేష్ తదితర ఉపాధ్యాయులు కమిటీలో కొనసాగుతారు అని ప్రకటించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన రామగుండం మండల ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనుబంధ కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలి

**అవసరమైన ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలు ఏర్పాటు చేయాలి**

**ఎన్హెచ్ఏఐ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**టీ మీడియా, జూన్ 12, ఖమ్మం:**
రహదారుల పనుల్లో వేగం పెంచి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం నగరంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులతో ఖమ్మం%–%దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి (ఎన్హెచ్%–%365బిజి) మరియు ఖమ్మం%–%అశ్వారావుపేట రోడ్డు పనుల పురోగతిపై సమీక్ష మంత్రి తుమ్మల గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర, ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర మరియు వేంసూరు నుండి సత్తుపల్లి రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్కి సూచించారు. అదే విధంగా కల్లూరు నుండి మధిర రోడ్డు దగ్గర



ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ వారు అనుమతి ఇచ్చారని, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి వేంసూర్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లుకు కూడా అనుమతివ్వాలని సూచించారు. ఈ సమస్యను సైతం త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు.ఖమ్మం పట్టణంలోకి ప్రవేశించేందుకు ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లు, సర్వీస్ రోడ్లు గురించి అధికారులకు పలు రకాల సూచనలు చేశారు. వీటన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సైట్ పరిస్థితుల ప్రకారం సర్వే చేసి సాంకేతిక నివేదిక అందజేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎన్హెచ్ఏఐ అధికారులు వివరణ ఇచ్చారు. ఖమ్మం%–%అశ్వారావుపేట రోడ్డు ఎన్హెచ్%–%365బిబి ఏర్పడిన గుంటలను తక్షణమే పూడ్చి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైతే సమస్యలు పరిష్కారానికి కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు



## పాఠశాలకు రిటైర్డ్ ఉద్యోగి లక్ష రూపాయల విరాళం

**టీ మీడియా ,జూన్ 12,ఓదెల:**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజున శ్రీ భాష్యం రాఘవులు లక్ష రూపాయల విరాళం అందజేశారు మడక గ్రామానికి చెందిన రాఘవులు సుదీర్ఘ కాలం పాటు ఈ పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పనిచేసి రిటైర్ అయ్యారు ఆయన ఇటీవలే పరమపదించిన తమ సతీమణి శ్రీమతి అహల్య పేరిట ఈ విరాళాన్ని పాఠశాల అభివృద్ధి కొరకు వినియోగించాలని కోరుతూ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా శ్రీ భాష్యం రాఘవులు మాట్లాడుతూ తాను పనిచేసిన పాఠశాల సహాయార్థం అందజేసిన ఈ విరాళం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరియు పాఠశాలలో క్రీడా సామర్థ్యాల పెంపు కొరకు ఉపయోగించాలని కోరారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని, గ్రామస్తులందరూ సహకరించి పాఠశాల అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు,దాత శ్రీ భాష్యం రాఘవులును పాఠశాల సిబ్బంది అభినందించారు,ఈ కార్యక్రమంలో నోముల పద్మావతి ఇంద్రారెడ్డి పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ నోముల రమణారెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సిద్దయ్య, రమాదేవి, సుహాసిని, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## బడి బాట కార్యక్రమాన్ని ప్రారంబించిన వైస్ చైర్మన్.

**టి మీడియా,జూన్ 12, హుజూర్ నగర్:**
బడి బాట కార్యక్రమాన్ని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎంఈవో, కౌన్సిలర్లతో కలిసి హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ,.పై స్థాయి అధికారులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని అన్నారు.
ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ... సకాలంలో యూనిఫామ్ని అందించినటువంటి మెప్మా సిబ్బందికి అభినందనలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బడి బాట లో భాగం గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించే విధంగా కృషి చేస్తున్నాం ఎంఈవో సైద నాయక్ అన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కావాలనే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్ని ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి , పదో వార్డ్ కౌన్సిలర్ గుండా ఫణీ కుమారి అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి , అధ్యాపక బృందం,మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.



## త్రాగునీటి సరఫరా లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**టీ మీడియా,జూన్ 12,భద్రాద్రి కొత్త గూడెం :**
బుధవారం పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలం ప్రశాంత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు కలెక్టర్ తో తమకు తాగునీరు సరఫరా చాలా కాలం నుంచి అందడం లేదని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ మున్సిపల్ డి ఈ మురళీకృష్ణ వివరణ కోరగా త్రాగునీరు సరఫరా చేస్తున్నామనివివరణ ఇచ్చారు.కలెక్టర్ దగ్గర్లోని గృహం లోకి ప్రవేశించి అక్కడ కులాయిని తిప్పి మంచినీరు వస్తున్నదా లేదా అని పరిశీలించి అక్కడ ప్రజలను అడగగా త్రాగునీరు సరఫరా జరగటం లేదని తెలిపారు . త్రాగునీరు రావడంలేదని నిర్ధారించి తప్పుడు సమాచారం అందించిన మున్సిపాలిటీ మురళీకృష్ణ కు షోకాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనకు ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే తాగునీటి సరఫరా పునరుద్ధించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తాగునీటి సరఫరా పై నివేదిక సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.




## విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ

**టి మీడియా,జూన్ 12,మేళ్ళ చెరువు రూరల్:**
పాఠశాలలు తెరిచిన రోజే పిల్లలకు యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు పంపిణీ చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బుధవారం మేళ్ళ చెరువు మండలం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు స్కూల్ విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో
ప్రజాపతినిధులు అధికారులు జెడ్పీటీసీ పద్మ గోవింద రెడ్డి , ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు , మేళ్లచెరువు స్పెషల్ ఆఫీసర్ శ్ పద్మ , ఖాజా అజ్గర్ అలీ ఎపిఎం రామిశెట్టి శ్రీనివాస్ ,పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ రావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్ని మధు,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆప్క చైర్మన్, సభ్యులు,గ్రామ పెద్దలు,విద్యార్థిని విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.



## దుర్గామాత 8వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**టీ మీడియా, జూన్ 12, గుమ్మడిదల :**
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో దుర్గామాత 8వ వార్షికోత్సవ ఉత్సవాలను మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అమ్మవారికి ఓడి బియ్యం నూతన వస్త్రాలంకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బడి బాట కార్యక్రమాన్ని ప్రారంబించిన వైస్ చైర్మన్

**టి మీడియా,జూన్ 12, హుజూర్ నగర్:**
బడి బాట కార్యక్రమాన్ని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎంఈవో, కౌన్సిలర్లతో కలిసి హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ,.పై స్థాయి అధికారులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని అన్నారు.
ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ... సకాలంలో యూనిఫామ్ని అందించినటువంటి మెప్మా సిబ్బందికి అభినందనలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బడి బాట లో భాగం గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించే విధంగా కృషి చేస్తున్నాం ఎంఈవో సైద నాయక్ అన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కావాలనే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్ని ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి , పదో వార్డ్ కౌన్సిలర్ గుండా ఫణీ కుమారి అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి , అధ్యాపక బృందం,మెప్మా సిబ్బంది, అంగన్వాడీ లు పాల్గొన్న రు.

## ఒడిశాలో....

మొదటిపేజీ తరువాయి

మోగించింది. రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన బిజూ జనతాదళ్ పరాజయం పాలయ్యింది. మొత్తం 147 అసెంబ్లీ స్థానాలకు గాను బీజేపీ 78 చోట్ల గెలిచింది. బిజు జనతా దళ్ 51, కాంగ్రెస్ 14, ఇతరులు 4 చోట్ల గెలుపొందారు. ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును చెప్పకుండానే ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేసిన కాషాయ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను కైవసం చేసుకుంది. లోక్సభ స్థానాల్లో కూడా బీజేపీ అదరగొట్టింది. మొత్తం 21 లోక్సభ స్థానాలకుగాను 20చోట్ల కమలం పార్టీ విజయం సాధించగా కాంగ్రెస్ ఓ స్థానంలో గెలుపొందింది. బిజూ జనతాదళ్ ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేకపోయింది.



## జెన్కో సిఅండ్ఎండి , హెచ్ ఆర్ లను కలిసిన ఎమ్మెల్యే.

**టీ మీడియా, జూన్ 12, గోదావరిఖని ప్రతినిధి**
: హైదరాబాదులోని రాష్ట్ర జెన్కో ప్రధాన కార్యాలయంలో సీ అండ్ ఎండి, హెచ్ ఆర్ లను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు లక్ష్యంగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారులను, సిబ్బందిని వేరొక చోటికి బదిలీ చేయవద్దని అక్కడే కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని నూతనంగా ఏర్పాటు చేయబోయే విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి వారి అనుభవం, సూచనలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే జనుకో ఉన్నతాధికారులను కోరారు. సిఎండీ బిరిస్వి, జనుకో డైరెక్టర్ హెచ్ఆర్ అజయ్, లక్ష్మయ్య సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## ఆర్టిసి బస్ లో డిప్యూటీ సీఎం బట్టి

**టీ మీడియా, జూన్ 12, ఖమ్మం**
:తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సామాన్యుల వలే ఆర్టీసీ బసులో ప్రయాణించారు. బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన భట్టి..ఈ సందర్భంగా ఖమ్మం నుండి బోనకల్ వరకు ఆర్టీసీ బస్సులో జర్నీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉచిత బస్సు జర్నీ స్కీమ్ అమలుపై ప్రయాణికులతో ముచ్చటించారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. ఉచిత ప్రయాణం స్కీమ్ పట్ల మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఎంతైనా ఖర్చు పెడతామని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ ఇప్పుడు లాభాల్లోనే ఉందని అన్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మాట ఇచ్చినట్లుగానే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఈ స్కీమ్ను అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం విజయవంతంగా అమలు అవుతోంది.



## ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన డబుల్ బెడ్రూం లబ్ధిదారులు

**టీ మీడియా,జూన్ 12,సూర్యాపేట :**
కేసీఆర్ హయాంలో ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లు వెంటనే హ్యాండోవర్ చేయాలంటూ లబ్ధిదారులు ఆందోళన బాటపట్టారు. ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి మంజూరు పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు అలాట్మెంట్లు చేయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాట్మెంట్ ఇస్తామని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు రమ్మన్న అధికారులు ఎంతసేపటికి రాకపోవడంతో కలత చెందిన లబ్ధిదారులు సూర్యాపేటలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు.వివరాల్లోకి వెళ్తే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి మంజూరు పత్రాలు జారీ చేసింది. లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. ఎన్నికల కోడ్ పేరుతో గత 8 నెలలుగా కేటాయింపులు జరుపలేదు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో బుధవారం కేటాయిస్తామని హామీనిచ్చారు.దీంతో బుధవారం లబ్ధిదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు 11 గంటలు అయినా అధికారులు రాకపోవడంతో లబ్ధిదారులు ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఇండ్ల కేటాయింపునకు ఆర్డీవో హామీతో లబ్ధిదారులు ఒక కమిటీగా ఏర్పడ్డారు. ఈ సారి మోసం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు





# ఏపీ మంత్రి వర్గ ప్రమాణస్వీకారం

టీమీడియా నెట్‌వర్క్ : విజయవాడ


















